Regd. No. H. NL. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
విడి ప్రతి 50 పైసలు
శుక్రవారం 11-4-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టేట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టేట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2189
అన్ని రకములైన డాక్యుమెంట్లు, మార్కుల జాబితాలు, లైసెన్సులు మొదలగునవి కాపీలుతీసి ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017
అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

## క్రమశిక్షణ చర్య- ముఖ్యమంత్రి దౌర్బల్యం

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఢిల్లీకి పోయి ప్రధాని ఇందిరాగాంధీతో మాట్లాడి వచ్చారు. దాంతో ఆయనకు హృదయ భారం, ఒత్తిడి తగ్గిపోయాయి.

ఇటీవలం అసమ్మతీయులు పెట్టిన 'ఉడుకు' మరొకరైతే తట్టుకొని వుండలేరు. వాళ్ళ ప్రకటనలు, ప్రచారాలు, పత్రికావార్తలు చూస్తుంటే ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డి దిగిపోయినట్లేవుండేది. ఆయనున్న ఆమె దర్శిస్తేనే పేస్తున్నట్లేవుండేది; శ్రీపవాసుల రెడ్డిగారైతే, చెన్నారెడ్డి దిగిపోవడం రేపోమాపో జరుగుతుందని చెప్పాడట. ఢిల్లీకి పోయివచ్చినవారు ఒక్కొక్కరు ఒక్కొక్క కథ చెప్తుండేవారు. చెన్నారెడ్డిగారికే కాదు, ఎంతటి ధీశాలికికూడా ఈ పరిస్థితి బాధను

> మా రాజకీయ పరిశీలకుడు

కల్గించకపోదు; ఈ అవమానం భరింపగలిగింది కాదు. చెన్నారెడ్డిగారు కాబట్టి ఇంత కాలం, ఇంతగా ఓర్చుకోగలిగాడేమోననిపిస్తుంది.

చెన్నారెడ్డిగారు ప్రధానితో రాష్ట్రంలో పరిస్థితి గూర్చి, అసమ్మతీయుల ఆఘాయిత్యాలనుగూర్చి వివరించినట్లుంది. నాయకత్వానికి సంబంధించి ఆమె పైబరిని తెలుసుకున్నట్లుంది. బరితెగించి వ్యవహరిస్తున్న అసమ్మతీయులమీద క్రమశిక్షణ చర్య తీసుకోవలసిన అవసరాన్నిగూర్చి కూడా ఆయన ఆమెతో చెప్పినట్లుంది. ప్రధానిని కలుసుకున్న తర్వాత చెన్నారెడ్డిగారి మనసు కుదుటపడినట్లుంది. అంటే తన నాయకత్వానికి ఇంతలో ప్రమాదం

—కొరవ 6వ పేజీలో

## పెళ్లకూరుకు మంత్రిత్వమట- ఎక్కడిదీ వదంతి?

శనివారం (5 తేది) మధ్యాహ్నం నుండి 'జమీన్‌రైతు' ఫోన్ మ్రోగిపోయింది _ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మంత్రి అయ్యాడటనే, నిజమా అనిఅడిగేవాళ్ళకు జవాబు చెప్పలేకపోయాము. అటు రకు బెజవాడ పాపిరెడ్డిగారుకూడా ఫోన్ చేశారంటే, ఆమాట ఎంతదట్టంగా వ్యాపించిందో విదితమవుతుంది.

మొదట ఒకరు అడిగారు_ఆనం వెంకటరెడ్డిగారు ఇప్పుడే ఢిల్లీనుండి వచ్చారు; పెళ్ళకూరుకు మంత్రిత్వం వచ్చిందని చెప్పారు. మీకేమైనా తెలుసా అని అడిగారు.

> నెల్లూరులో సంచలనం

వెంటనే మరొకరు ఫోన్ చేశారు.

—కొరవ 6వ పేజీలో

**M. B. B. S.** (Entrance)

★

**B. Tech.** (Entrance)

(Both Media)

I Batch from 26-5-80

Enroll yourself with us from 16—4—80 and reserve a seat.

We will Provide you with sufficient and exhaustive cyclostyled material.

★

RAJU TUTORIALS

H. O.
Near V. R. College
NELLORE-1

B. O.
Opp:- Fish Market
NELLORE-1

Phone - 1843.

**B. Ed.** (Andhra University)

We are glad to inform you that we will start classes for B. Ed. students during the year 80-81

★ We can send only 100 candidates.

★ Enroll your self with us from 16-4-80 and reserve your seat.

★ Office working hours 7.00 to 10.00 A. M.
5.30 to 9.30 P. M.

★

*RAJU B. Ed. COLLEGE*

In the premises of

Raju Tutorials Branch

Opp:- Fish Market, Barracks
NELLORE-I.

# మూన్నాళ్ళముచ్చట

జనతాపార్టీ చివరిపీరియడ్‌కు చేరింది: జనసంఘీయులు వేరేకాపురం పెట్టుకున్నారు: భారతీయ జనసంఘం భారతీయ జనతాపార్టీగా నామాంతరంతో వాజ్‌పేయి అధ్యక్షుడుగా కొత్తపార్టీగా అవతరించింది. మొత్తానికి జనతాపార్టీ ప్రాభవమేకాదు, ప్రభుత్వమూ మూన్నాళ్ళ ముచ్చటైపోయింది.

జనతాపార్టీనుండి మొదటగా వేరై లోక్‌దళ్‌గావ్యవహరించినచరణ్‌సింగ్ పార్టీ రెండుముక్కలైంది: గురుశిష్యులు, చరణ్‌సింగ్ రాజ్‌నారాయణ్‌లు బద్ధవిరోధులై, రెండుగా చీలిపోయారు. అసలు పిసలైన జనతా పార్టీ పేరుతో జగ్జీవన్‌రాం స్వంతపార్టీ పెట్టుకున్నారు. ఇప్పుడు జనసంఘీయులు చీలిపోయారు. అందరూపోను మిగిలినముక్కకు అధ్యక్షుడేలేకుండా పోయారు: అధ్యక్షుడు చంద్రశేఖర్ పగ్గాలంటా రాజీనామా యిచ్చారు: అది అనాధ అయిపోయింది.

జనతాపార్టీ చీలిక అసహజ పరిణామమేమీకాదు. ఏ విధంగానూ సామ్యతలేని చుక్కెదురు పార్టీలు అవసరార్థంగా ఏకమైనాయేకాని, ఏనాడూ వారిలో భావసమైక్యత ఏర్పడలేదు. జనతాపార్టీభాగస్థులు తాము వేర్వేరు వారమని భావించారేకాని తామంతా ఒకటని ఏనాడూ భావించలేదు. పుట్టుకతోనే గిట్టవలసిన జనతాపార్టీకి అధికారం కొంతకాలం ప్రాణంపోసింది; అధికారంపోగానే అదీ హరీ అన్నది.

జనతా పార్టీ ధనాతనకలైపోయినందుకు చింతలేదుకాని, దాని దుష్పరిణామాలు రాజకీయరంగంలో ఏవిధంగా వుంటాయో అనేదే విచారణీయాంశం. జనతాపాలన దేశానికి అనర్థాన్నే చేకూర్చింది; జనతా చీలిక ఏమి చేయబోతుందో చూడాలి. కేంద్రంలో స్థిరమైన, బలమైన ప్రభుత్వమేవుంది; పరిపాలనావిశ్వాసాన్ని చూరగొన్న సమర్థ నాయకత్వమేవుంది. కాని ఇందిరా

**జమీన్ రైతు**

కాంగ్రెస్‌కు ప్రతిగా ఏ ప్రజాస్వామ్య పక్షమూ లేకపోవడమనేది ప్రజల్లో ఎటువంటి ఆలోచనలను కల్గిస్తుందో, వారిని ఎటువంటి నిర్ణయాలకు తోస్తుందో చెప్పలేము.

జనతా ప్రయోగం విఫలం కావడమంటే, ప్రజాస్వామ్య పార్టీలమీద ప్రజలకు విశ్వాసం పోవడమే అవుతుంది. వ్యక్తిగత ఈర్ష్యాద్వేషాలు, స్వంత ప్రాభవాలు, అధికారదాహం తప్ప, వీరికి దేశము ప్రజలు ప్రజాస్వామ్యము పట్టనేపట్టవనే నిర్ణయానికి రావడానికి అవకాశం కల్గిస్తుంది. ప్రజల్లో ఇటువంటి నిస్పృహా విరక్తి భావాలు ఏర్పడటం ఎక్కువకు దారితీస్తుంది: ఇందిరాకాంగ్రెస్ సంగతి అటుంచండి: ప్రతిపక్షాల్లో చెక్కుచెదరకుండా వున్న పార్టీలేవి? అవికూడా ఎన్నోలేవు. అందులో మొదటిది మార్క్సిస్టుపార్టీ లోకసభ, శాసనసభ ఎన్నికల్లో అది తన బలాన్ని, స్థానాన్ని ఏమాత్రం కోల్పోలేదుసరిగదా, తొణుకు బెణుకు ఊగిసలాటలేమీ లేకుండా, క్రమశిక్షణతో ఏకత్రాటిమీద నిలబడేపార్టీగా అది సదభిప్రాయాన్ని కల్గించుకున్నది, అటువంటి పరిస్థితిలో ప్రజాస్వామ్యపార్టీలు విఫలమైనపుడు, విశ్వసనీయమైనవి కానపుడు ప్రజలకు మార్గాంతరమేది? ఇందిరాకాంగ్రెస్‌ను ఎదురులేనిపార్టీగా చేయాలి: లేదా, మార్క్సిస్టులను అభిమానించాలి. అంతేగదా! జనసంఘంవారిని మేము కించపరచడంలేదు. కాని ఇతరవాటివలె దాన్ని సోషలిస్టు మతాతీత పార్టీగా పరిగణించగలమా?

దేశంలో పరిస్థితి మామూలుగాలేదు. జనతా హయాంలో ప్రకోపించిన అన్ని రకాల అరాచకాలు అట్లనేవున్నాయి. ఇందిరాగాంధీ నాయకత్వపు ప్రభావం వాటిమీద ఏమాత్రం పడలేదా అనిపిస్తున్నది. అస్సాం సమస్య తీవ్రమైన మనస్తాపం కల్గిస్తున్నది. ప్రజలను ఏదో అవ్యక్తమైన ఆందోళన, అలజడి, అసంతృప్తి పీడిస్తున్నాయి. ఈ సమయంలో జనతాపార్టీవంటి ప్రజాస్వామ్యపార్టీల పతనం మరింత ఆవేదనను కల్గించగలదు. ★

# గూడూర్లో ఆర్‌టిసి డిపో నెలకొల్పాలి!

జిల్లాలో నెల్లూరు తర్వాత, పెద్ద పట్టణం గూడూరు. వైశాల్యంలోను, జనసంఖ్యలోనుకూడా గూడూరు ఇతర తాలూకా కేంద్రాలన్నింటికంటే పెద్దదనవచ్చు. ఒక్క తాలూకా కేంద్రంగానేకాదు; దిమ్మకాయలు, అభ్రకం వంటి ఎగుమతుల వల్ల, రైల్వే జంక్షన్ వున్నందువల్ల, తిరుపతి పోయే మార్గంలో వున్నందువల్ల గూడూరు ఎప్పుడూ జనంతో నిండి వుంటుంది. తిరుమలకు ఇక్కడనుంచి నేరుగా బస్సులుండడంవల్ల, తిరుమల యాత్రికులు ఎప్పుడూ రామందారిగా వచ్చి పోతుంటారు. తిరుపతి నుంచి పోయే బస్సులన్నీ గూడూరుమీదనే పోవలసి రావడం ఇంకొక సౌకర్యం.

ఇన్నిసౌకర్యాలు, అవసరాలువున్నా, అల్లాడినోట్లో శని మాదిరి గూడూరుకు ఆర్. టి. సి. డిపోలేదు. అసలు అర్థమైన బస్టాండేలేని సంగతి అటుంచండి. దానిమీద ఎంతరచ్చ, రాద్ధాంతం చేసినా ప్రయోజనం ఏమీవుండడంలేదు.

ఆర్. టి. సి. డిపో లేకపోవడం మాత్రం గూడూరుకు తీరనిలోటుగా చెప్పుకోవాలి. డిపోలేకపోవడంవల్లా యవ్వరు తిరుపతి, మద్రాసునుంచి పోయేబస్సులేవీ గూడూరు టౌన్‌లోకి రావడంలేదు. రాజమండ్రి, మచిలీపట్నంవంటి దూరప్రాంతాలనుంచి వచ్చేబస్సులుకూడా టౌన్‌లోకి రాకుండా, బైపాస్‌రోడ్డుగుండా వెళ్ళిపోతున్నాయి. ఆబస్సులకోసం ఎదురుచూస్తూ, బస్టాండులో పడిగాపులుకాసే ప్రయాణీకులు దీనివల్ల నానాయిబ్బందులకు గురవుతున్నారు. తిరుమలకు పోయేప్రయాణీకులకుకూడా ఇది చాలా అసౌకర్యంగావుంది.

ఈ ఇబ్బందుల దృష్ట్యా గూడూరులో ఒక ఆర్. టి. సి డిపోను తక్షణమే నెలకొల్పడం అవసరం. నాయకులు, అధికారులు తలుచుకొంటే ఇదేమంత కష్టతరమైన విషయమేమీకాదు.

గూడూరు —టి. తారాచంద్ దుగార్

## జనవాణి

### టౌను బస్సులు— అరికట్టేవారేలేరా?

నెల్లూరులో టౌనుబస్సులపరిస్థితి అరాచకంగా వుంది: అదుపు ఆజ్ఞ లేకుండా పోయింది.

టౌనుబస్సుల్లో నగరాగం ఇండస్ట్రియల్ ఎస్టేట్ వరకు తిరిగా పోవలసి వుంది. అసలు పెర్మిషన్ నే ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు మాత్రమని చెప్తున్నారు. అయితే ఒక్క బస్సుకూడా పెద్దాస్పత్రిని దాటి అంగుళంకూడాపోదు. అధికార్లు

—కొరవి, కృష్ణపేట





Buy a Suvega

70 Km/litre Guarantee

INVESTMENT THAT BRINGS IN GREAT RETURNS

YOUR LONG RANGE ECONOMY SOLUTION

SHOWROOM PRICES :

| | |
|---|---|
| Standard | Rs. 2817-70 |
| Deluxe | Rs. 3189-18 |
| Samrat | Rs. 3708-32 |

Authorised Dealers : Phone No. 2214

USHA SCOOTER SPARES

Opp : Town Hall, Trunk Road, NELLORE-1 (A. P.)

ALLWYN pushpak

SHOW ROOM

Inauguration on 16-4-80

INDIA'S SAFEST SCOOTER

Centrally Mounted Engine for perfect balance, & stability

Now with Movable Mudguard for Greater Safety

LOW COST MAINTENANCE : With a new improved carburettor, the Pushpak has an amazing fuel consumption of 48 kms per litre under standard conditions, making it India's most economical scooter.

INTERNATIONAL ACCEPTANCE : Recognised as the safest scooter even on an international level, the Pushpak is now exported to the sophisticated markets of Europe, Japan, Sri Lanka and other countries.



Authorised Dealers for Nellore Dist : Phone No : 2214

USHA SCOOTER SPARES

Opp : Town Hall, Trunk Road :: NELLORE - 524001 (A. P.)

